BHARATH SAMACHAR DIGITAL

1, సెప్టెంబర్ 2025, సోమవారం

భారత్ సమాచార్

భారీ వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు మెదక్, కామారెడ్డి, జగిత్యాల, నిర్మల్, తదితర జిల్లాలలో భారీగా ఆస్తి నష్టం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి మెదక్ పట్టణంలో భారీ వర్షం కురిసింది. మెదక్ పట్టణంలో 46.3 మి,మి, సర్ధనలో 43.3 మిమి, మెదక్ మండలంలోని రాజుపల్లిలో 36.8 మీమీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. చేగుంటలో 16 మీమీ లకు పైగా వర్షపాతం పడింది. వినాయక చవితి అనంతరం కురిసిన ఈ వర్షం వల్ల మెదక్, రామాయంపేట, హవేలీఘన్పూర్, పాపన్నపేట మండలాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

© 2025 Bharath Samachar